క్లుప్తంగా

చదువుతోనే ఉన్నత శిఖరాలు

- సీఐడీ ఎస్పీ భూక్యా రాంరెడ్డినాయక్
- ఎస్సై నుంచి ఐపీఎస్ వరకు
- సిరిసిల్లలో గిరిజనబిడ్డకు
- ఆత్మీయ సన్మానం



ఎస్పీ భూక్యా రాంరెడ్డి దంపతులను సన్మానిస్తున్న గిరిజన నాయకులు

సిరిసిల్ల: చదువు ఉన్నత శిఖరాలకు చేర్చుతుందని, ప్రతిఒక్కరూ తమ పిల్లలను బాగా చదివించాలని హైదరాబాద్ సీఐడీ ఎస్పీ భూక్యా రాంరెడ్డి నాయక్ పేర్కొన్నారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఆదివారం రాంరెడ్డినాయక్‌కు ఆత్మీయ సన్మానాన్ని గిరిజన సంఘాల నాయకులు చేశారు. ఈ సందర్భంగా రాంరెడ్డినాయక్ మాట్లాడుతూ వీర్నపల్లి మండలం గర్జనపల్లి శివారులోని సీతారాంనాయక్‌తండాలో పుట్టి ఎల్లారెడ్డిపేట హాస్టల్‌లో చదువుకున్నానని, రోడ్డు సౌకర్యం లేని ఆ రోజుల్లో కాలినడకన స్కూల్‌కు వెళ్లేవాడినని గుర్తు చేసుకున్నారు. 1989లో ఎస్సైగా ఉద్యోగం సాధించానని, ఆ రోజుల్లో నక్సలైట్ల ప్రాబల్యం ఉండడంతో ఏళ్ల తరబడి కుటుంబానికి దూరంగా ఉన్నానని, తల్లిదండ్రులను చూడలేకపోయానని గుర్తు చేశారు. పోలీస్‌శాఖలో ఎస్సైగా చేరి ఐపీఎస్ సాధించడం చాలా అరుదైన విషయమని, ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లోనే ఒక్క గిరిజనుడికి దక్కిన అరుదైన గౌరవంగా రాంరెడ్డినాయక్ వివరించారు. పోలీస్ ఆఫీసర్‌గా ఎక్కడ విధుల్లో ఉన్నా.. అంకితభావంతో పని చేస్తూ.. సమాజానికి సేవ చేశానన్నారు. ఎస్సైగా ఖమ్మం జిల్లా వైరాలో తొలి పోస్టింగ్ నుంచి ఐపీఎస్ అధికారిగా సీఐడీలో పనిచేస్తున్నంత వరకు అనేక పోలీస్ సేవా పతకాలు పొందానని రాంరెడ్డినాయక్ పేర్కొన్నారు. ఇప్పుడు పిల్లలు చదువుకోడానికి అనేక అవకాశాలు ఉన్నాయని, చదువుతోనే ఉన్నతులుగా ఎదుగుతారన్నారు. ఈ సందర్భంగా గజమాలతో గోర్ షిక్వాడి టీచర్ రాష్ట్ర వెల్ఫేర్ అసోసియేషన్ సంఘం, హనుమాన్ పరివార్, డాక్టర్ అసోసియేషన్, తేజస్విని ఎర్త్ మూవర్స్, ఆర్టీసీ అసోసియేషన్ టీచర్ అసోసియేషన్, గోర్ బంజారా పూజారుల సంఘం, గోరు సేన ప్రతినిధులు సన్మానించారు. బంజారా కౌన్సిలర్ రెడ్డి నాయక్, గోర్‌సిక్‌వాడి రాష్ట్ర అధ్యక్షులు అజ్మీర రాములు నాయక్, రాజు నాయక్ హెచ్‌ఎం హరీష్ నాయక్, రాందాస్ నాయక్, రవిలాల్, హనుమాన్ టెంపుల్ అధ్యక్షులు లాకావత్ మోతిలాల్, రామిరెడ్డి నాయక్, బానోత్ సంతోష్ నాయక్, కేపతి నాయక్ బంజారా అధ్యక్షులు భూక్య గజన్‌లాల్ నాయక్, వన్‌పల్లి మాజీ ఎంపీటీసీ పద్మ సేవియా నాయక్, గర్జనపల్లి టీచర్ అసోసియేషన్ శర్మ నాయక్, మదన్ నాయక్ జిల్లాలో ఉన్న గిరిజన ఉద్యోగులు నాయకులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలి



ధర్నా చేస్తున్న ఎంప్లాయీస్ జేఏసీ నాయకులు

సిరిసిల్ల: సీపీఎస్ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి, పాత పింఛన్ విధానాన్ని కొనసాగించాలని ఎంప్లాయీస్ జేఏసీ, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు ఎలుసాని ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం కలెక్టరేట్ ముందు ఉద్యోగుల జేఏసీ నాయకులు నల్ల బ్యాడ్జీలతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ సీపీఎస్ పెన్షన్ విధానాన్ని వ్యతిరేకిస్తూ ప్రభుత్వ ఉద్యోగులందరూ సెప్టెంబర్ 1ని బ్లాక్ డేగా ప్రకటిస్తున్నామన్నారు. కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి గాజుల సుదర్శన్, అసోసియేట్ అధ్యక్షుడు మెట్ట శ్రీకాంత్, కోశాధికారి రియాజ్ పాష, రెవెన్యూ ఉద్యోగుల జిల్లా అధ్యక్షుడు జయంత్ కుమార్, టీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రావు, టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు భూపాల్‌రెడ్డి, టీటీ యూ జిల్లా అధ్యక్షులు రవి, సురేశ్, టీఆర్‌టీఎఫ్ జిలా అధ్యక్షులు నారాయణ, టీఎస్‌టీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు శర్మ నాయక్ పాల్గొన్నారు.

బోయినపల్లి: ప్రభుత్వం పాత పింఛన్ విధానం అమలు చేయాలని టీపీయూఎస్ జిల్లా అధ్యక్షుడు గసికంటి శ్రీనివాస్ పేర్కొన్నారు. సెప్టెంబర్ 1న సీపీఎస్ వ్యతిరేక దినం సందర్భంగా మండలకేంద్రంలో విలేకర్లతో మాట్లాడారు. ఉద్యోగులందరికి పాత పెన్షన్ (ఓపీఎస్) విధానం అమలు చేయాలని కోరారు. రాష్ట్ర కార్యదర్శులు ఒడ్నాల జగన్‌మోహన్, కటకం శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి లెంకల జయకృష్ణారెడ్డి, మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఉన్నారు.

నాణ్యమైన విద్యుత్ అందించేందుకు కృషి

ముస్తాబాద్: మండలంలో నాణ్యమైన విద్యుత్ సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి తెలిపారు. సెస్ కార్యాలయంలో ఆదివారం మాట్లాడారు. మండలవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయని, బ్రేక్ డౌన్ అయిన గ్రామాల్లో సిబ్బంది విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తున్నట్లు పేర్కొన్నారు.



తంగళ్లపల్లిలో నీటమునిగిన లోతట్టు ప్రాంతాలు



చందుర్తి: మత్తడి దూకుతున్న బండపల్లి ఊర చెరువు



బోయినపల్లి: మత్తడి పోస్తున్న కోరెం కిష్టమ్మ చెరువు



వేములవాడ: లోతట్టు ప్రాంతాల్లో పర్యటిస్తున్న చైర్‌పర్సన్ మాధవి, కమిషనర్



సిరిసిల్లలో కురుస్తున్న భారీ వర్షం



రుద్రంగి: ఉధృతంగా ప్రవహిస్తున్న రామకిష్టాపూర్ ఒర్రె



ఇల్లంతకుంట: కందికట్కూర్‌లో పర్యటిస్తున్న అధికారులు



వేములవాడ అర్బన్: తిప్పాపూర్‌లో పారుతున్న నిమ్మెర్రె

పొంగిన వాగులు.. నిండిన చెరువులు



గంభీరావుపేట-లింగన్నపేట మధ్య రోడ్డుపై ప్రవహిస్తున్న నీరు



ఎల్లారెడ్డిపేట: పదిర వద్ద ఉధృతంగా పారుతున్న చిట్టివాగు

సిరిసిల్లటౌన్: భారీ వర్షానికి జనజీవనం స్తంభించింది. జిల్లాకేంద్రంలో శనివారం రాత్రి నుంచి ఎడతెరిపిలేకుండా వర్షానికి పట్టణంలోని కాలనీలు, లోతట్టు ప్రాంతాల్లో వరదనీరు చేరింది. పాతబస్టాండు, ఆటోనగర్, వెంకంపేట, సర్దార్‌నగర్, బీవైనగర్ తదితర ప్రాంతాల్లో వరదనీరు చేరింది. సిరిసిల్ల-కరీంనగర్ ప్రధాన రోడ్డుపై నడుములోతు నీరు చేరడంతో ట్రాఫిక్ అంతరాయం కలిగింది.

ఉప్పొంగి ప్రవహిస్తున్న మూలవాగు

వేములవాడ: వేములవాడలోని మూలవాగు ఉప్పొంగి ప్రవహిస్తోంది. కోనాయపల్లి రోడ్డులోని బేడ బుడగ జంగాల కాలనీలోకి వర్షపు నీరు చేరగా అధికారులు వాహనాల్లో సురక్షిత ప్రాంతానికి తరలించారు. ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్, ఏఎస్పీ శేషాద్రినిరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, కమిషనర్ సంపత్‌రెడ్డి, టౌన్ సీఐ వీరప్రసాద్, కౌన్సిలర్లు అక్కడికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించేందుకు కృషి చేస్తానని ప్రభుత్వవిప్ హామీ ఇచ్చారు.

తెగిపోయిన సంబంధాలు

కోనరావుపేట: మూలవాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో మామిడిపల్లి -నిజామాబాద్, వెంకట్రావుపేట -బావుసాయిపేట, వట్టిమల్ల -నిమ్మపల్లి గ్రామాల మధ్య రవాణా దెబ్బతింది. కొండాపూర్‌లోని పెంటివాగు ప్రవహిస్తుండగా వంతెన నిర్మిస్తున్న ప్రాంతంలో ఏర్పాటు చేసిన తాత్కాలిక రోడ్డు కోతకు గురైంది. కోనరావుపేట, మల్కపేట శివారులోని ఒర్రెలు పొంగి ప్రవహిస్తున్నాయి. మరిమడ్లలోని అహ్మద్ హుస్సేన్‌పల్లికి చెందిన శనిగరపు లచ్చవ్వ ఇల్లు కూలిపోయింది. పలు గ్రామాల్లో వరిపొలాలు నీటమునిగాయి.

బోయినపల్లి: స్తంభంపల్లి గంజివాగు హై లెవల్ బ్రిడ్జి నిర్మాణంతో ప్రయాణికుల కోసం నిర్మించిన తాత్కాలిక రోడ్డు భారీ వర్షానికి మరోసారి తెగిపోయింది. వేములవాడ ఏఎస్పీ శేషాద్రినిరెడ్డి, రూరల్ సీఐ శ్రీనివాస్, ఎంపీడీఓ జయశీల, ఎస్సై పృథ్వీధర్ పరిశీలించారు. బోయినపల్లి కల్వర్టు, విలాసాగర్-కొదురుపాక కల్వర్టుల మీదుగా వరద ఉధృతికి రాకపోకలకు ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. బూర్గుపల్లి కల్వర్టు వద్ద ఓ చెట్టు కూలింది. కోరెం కిష్టమ్మ చె రువు, బంట్లకుంట మత్తడి దూకుతోంది. అనంతపల్లిలో వర్షానికి ఇల్లు కూలింది.

ఎల్లారెడ్డిపేట: మండలంలోని పలు గ్రామాల్లో సుమారు పది ఇండ్లు కూలిపోయాయి. నారాయణపూర్ శివారులోని పెద్దమ్మ ఒర్రె, లేత మామిండ్ల వాగు, పదిర వద్ద గల మానేరువాగు, కోరుట్లపేట శివారులో వాగులు పొంగడంతో రాకపోకలు నిలిచిపోయాయి. గిద్దె చెరువు, సింగసముద్రం చెరువుల వద్ద పోలీసులు బారికేడ్లను ఏర్పాటు చేశారు. దు మాల, పదిర వద్దగల చిట్టి వాగు వరద నీటితో ప్రవహించింది. వివిధ శాఖల అధికారులు సేవలందించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

తంగళ్లపల్లి: మండలకేంద్రంలోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ప్రధాన రహదారి పక్కనే గాజుల బాలకిషన్ అనే నేత కార్మికుడి ఇంట్లోకి వరద నీరింది మండెపల్లిలో చెక్కపల్లి అజయ్‌కు చెందిన పెంకిటుల్లు వర్షానికి కూలిపోయింది

వేములవాడఅర్బన్: తిప్పాపూర్ శివారులోని నిమ్మెర్రె ఉధృతంగా పా రుతోంది. తిప్పాపూర్‌కు చెందిన గసికంటి ఎల్లవ్వ ఇల్లు వర్షానికి కూ లింది. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పరిశీలించి ఎల్లవ్వకు ఆర్థికసాయం అందించారు.

చందుర్తి: మల్యాల శివారు చర్చి సమీపంలో లోలెవల్ వంతెనపై వరద ఉధృతికి రాకపోకలు నిలిచిపోయాయి. రామన్నపేట లొడి చె రువు మత్తడి దూకుతుండడంతో గ్రామానికి రాకపోకలు స్తంభించాయి. జోగాపూర్ శివారు రేణుకా ఎల్లమ్మ ఆలయం స మీపంలో లోలెవల్ వంతెనపై, ఎన్గల్ శివారులో వంతెనపై వరద ఉధృతికి రాకపోకలను నిలిపివేశారు.

ముస్తాబాద్: రామలక్ష్మణపల్లె వద్ద మానేరు వాగు ఉధృతంగా ప్రవహించడంతో, ఎల్లారెడ్డిపేట వైపు వెళ్లేదారిని పోలీసులు మూసివేశారు. ముస్తాబాద్, నామాపూర్ మధ్య బుగ్గవాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. పోతుగల్, ఆవునూర్ మధ్య రాకపోకలు స్తంభించాయి. బందనకల్, బంజేరుపల్లి మధ్య ఉధృతంగా ప్రవహిస్తుంది. పోతుగల్, గన్నెవారిపల్లె మధ్య నక్కవాగు ప్రవహించడంతో రాకపోకలు నిలిచాయి.

ఇల్లంతకుంట: ఇల్లంతకుంట మండలంలో జవారిపేట నర్సక్కపేట మధ్య ఉన్న బిక్కవాగుపై వేసిన క్యాజువే వరద తాకిడికి కొట్టుకుపోగా దీంతో రెండు గ్రామాల మధ్య రాకపోకలు స్తంభించాయి. కందికట్కూర్‌లో బీరప్ప వొర్రె ప్రవాహంతో ఇళ్లలోకి నీరు చేరింది. ఆర్డీవో రమేశ్, ఎమ్మార్వో ఎంఏ ఫారూఖ్,ఎంపీడీవో శశికళ పర్యవేక్షించారు. అనంతారంలో భక్తి నర్సయ్యకు చెందిన ఇల్లు కూలిపోయింది.

రుద్రంగి: గోలెపులొద్ది, అచ్చయ్యకుంట, మానాల కొత్త, పాత చెరువులు అలుగు దూకడంతో వాగులు పొంగిపొర్లాయి. తాతమ్మ వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో గౌర్రె గుండం జలపాతం ఉగ్ర రూపం దాల్చింది. నందివాగు, కొచ్చగుట్టతండా, దసరా నాయక్ తండా, కుక్కలగండి తండా వాగుల ఉధృతికి రాకపోకలు నిలిచి పోయాయి.

గంభీరావుపేట: గంభీరావుపేట, లింగన్నపేట మధ్య రోడ్డుపై నుంచి నీరు ప్రవహించడంతో సిద్దిపేట, కామారెడ్డి రోడ్డుపై వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఎగువప్రాంతాల్లో కురిసిన వర్షంతో గోరింటాల మూలవాగు ఉధృతంగా ప్రవహిస్తూ సింగసముద్రంలోకి చేరుతోంది.

వీర్నపల్లి : మద్దిమల్ల రాయిని చెరువు, అడవి పదిర ధర్మారం చెరువు, రంగంపేట జంపన్న చెరువు , వీర్నపల్లి వెంకట్ రాయిని చెరువు, గర్జనపల్లి కొత్త చెరువులు మత్తడి దూకాయి. మద్దిమల్ల, వీర్నపల్లి గ్రామాల రాకపోకలకు అంతరాయం కలిగింది.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- అత్యవసరమైతే తప్ప ఇళ్లలోంచి బయటకు రావొద్దు
- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

కోనరావుపేట: భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కోరారు. ఆదివారం ఎస్పీ అఖిల్ మహాజన్‌తో కలిసి నిమ్మపల్లి వద్ద మూలవాగును, మామిడిపల్లి, నిజామాబాద్ మధ్య ప్రవహిస్తున్న మూలవాగును పరిశీలించారు. మామిడిపెల్లి మూలవాగు వద్ద రహదారిని నిలిపివేయాలని, రోడ్డుకు అడ్డంగా బారికేడ్లు ఏర్పాటు చేయాలన్నారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇళ్లలోంచి బయటికి రావద్దన్నారు. అడిషనల్ కలెక్టర్ ఖీమ్యా నాయక్, ఆర్డీవో రాజేశ్వర్, సీఐ వెంకటేశ్వర్లు, తహశీల్దార్ విజయ్ ప్రకాశ్ రావు, ఎస్సై శెఖర్ రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్ కుమార్, తదితరులు ఉన్నారు.

వేములవాడరూరల్: ఎడతెరిపి లేని వానకు వేములవాడబ రూరల్ మండలంలోని పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్, మండలంలోని నక్కవాగు ప్రాంతాన్ని పరిశీలించారు. లింగంపల్లి, బొల్లారం, హన్మాజిపేట, జయవరం, మల్లారం ప్రాంతాల వాగుపక్కన ఉన్న పొలాలు పూర్తిగా నీట మునిగాయి.

చందుర్తి: వర్షాలపై ప్రజలు జాగ్రత్తగా ఉండాలని కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అన్నారు. మూడపల్లి, మల్యాల గ్రామ శివారులోని లోలెవల్ వంతెనలను ఎస్పీ అఖిల్ మహాజన్‌తో కలిసి పరిశీలించారు. వంతెనల పైనుంచి వరద ఉధృతి ఎక్కువగా ఉన్నందున అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని సూచించారు. ఏవైనా ఇబ్బందులుంటే కంట్రోల్ రూం ఫోన్ :9398684240కు సమాచారం ఇవ్వాలన్నారు. పోలీస్ సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుంచాలన్నారు. ఆయన వెంట అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్, సంబంధిత శాఖ అధికారులు ఉన్నారు.

వానొచ్చే.. వరదొచ్చే



మూలవాగు ఒడ్డునే నిర్మాణాలు



మల్లారం రోడ్డులో కాలువను ఆనుకుని నిర్మించిన ఇళ్లు

- కాల్వలన్నీ కబ్జా
- వర్షపు నీరంతా రోడ్లపైనే..
- కాల్వలకు ఆనుకునే నిర్మాణాలు

వేములవాడ: వేములవాడ పట్టణంలో కాలువలు, వాగులు, చెరువులకు నిబంధనలు వర్తించకుండా పోయాయి. దీంతో ఆయా భవనాల యజమానులు అధికారులకు అమ్యామ్యాలు ముట్టజెప్పి నిబంధనలకు వ్యతిరేకంగా ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకున్నట్లు గతంలోనే అధికారులు గుర్తించారు. ఫలితంగా భారీ వర్షాలు కురిసినప్పుడల్లా వరదనీటితో జనం అవస్థలు పడుతున్నారు. కాలువలు, కుంటలు, చెరువులు కబ్జాకు గురికావడంతో వర్షపు నీరంతా రోడ్లపైనే ప్రవహిస్తోందని స్థానికులు వాపోతున్నారు. మూలవాగు ఒడ్డున తొమ్మిది మీటర్ల బఫర్ జోన్ ఉంటుంది. కానీ ఇక్కడి గృహ యజమానులు నిబంధనలను అతిక్రమించి యథేచ్ఛగా 36 నిర్మాణాలు కొనసాగినట్లు అధికారులు గుర్తించారు. ఇందులో కొన్నింటిని కూల్చేశారు. దీంతో యజమానులంతా కోర్టును ఆశ్రయించడంతో ఇది కాస్త నిలిచిపోయింది. పట్టంలోని శామకుంట కాలక్రమేణా మాయమైంది. ఈ కుంట స్థలంలో ప్రభుత్వ, ప్రైవేట్, స్వచ్ఛంద సంస్థల నిర్మాణాలు ఉన్నాయి. కుంట మాయం కావడంతో వరదనీరంతా రోడ్డుపై మోకాలులోతుతో నిలిచిపోయింది. మల్లారం రోడ్డులోని కట్టకాలువను ఆనుకునే ఇంటి నిర్మాణాలు ఉన్నాయి. భారీ వర్షానికి వర్షపునీరంతా మూలవాగులోకి సాఫీగా వెళ్లకపోవడంతో కాలువ కబ్జా కావడంతోనే ఈ దుస్థితి నెలకొందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

సన్మానం

వేములవాడఅర్బన్: మండలంలోని అగ్రహారం శ్రీ రాజరాజేశ్వరస్వామి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ రాజగోపాల్ ఉద్యోగ విరమణ సభ ఘనంగా ఆదివారం నిర్వహించారు. కళాశాలకు ప్రిన్సిపాల్ రాజగోపాల్ చేసిన సేవలను పలువురు కొనియాడారు. అనంతరం ఆయనను పూలమాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామంలోకి కొట్టుకొచ్చిన కొండచిలువ

రుద్రంగి: ఏకధాటిగా కురుస్తున్న వర్షాలకు రుద్రంగిలోని అటవీప్రాంతం నుంచి కొండచిలువ జనావాసాల్లోకి కొట్టుకొచ్చింది. కొండచిలువను చూసి ప్రజలు భయాందోళనకు గురయ్యారు. వెంటనే కర్రలతో కొండచిలువను కొట్టి చంపార

ఎల్‌వోసీ అందజేత

ముస్తాబాద్: మండలంలోని పోతుగల్ గ్రామానికి చెందిన లచ్చిగారి హరిబాబు అనారోగ్యంతో నిమ్స్‌లో చికిత్స పొందుతుండగా, మెరుగైన వైద్యం కోసం రూ.2.25లక్షల ఎల్‌వోసీని ఆదివారం అందజేసినట్లు కాంగ్రెస్ ఎస్‌ఆర్‌ఐ సెల్ జిల్లా అధ్యక్షుడు తోట ధర్మేందర్ తెలిపారు. హరిబాబు కుటుంబ దీనస్థితిని కాంగ్రెస్ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డికి తెలపగానే రూ.2.25లక్షల ఎల్‌వోసీని అందజేశారని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మహేందర్‌రెడ్డికి బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

చేపల వేటకు వెళ్లొద్దు

ఎల్లారెడ్డిపేట: గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎల్లారెడ్డిపేట ఎస్సై రమాకాంత్ తెలిపారు. మండల కేంద్రంలోని గిద్దెచెరువు, మానేరువాగు పరివాహక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మండలంలోని చెరువులు, వాగులు పొంగిపొర్లుతున్నాయని, వాటి వద్దకు వెళ్లవద్దన్నారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్లొద్దని సూచించారు. ఎవరైనా ఆపదలో ఉంటే డయల్ 100కు సమాచారం ఇవ్వాలని ఎస్సై కోరారు.

వేములవాడ సమాచారం



వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి సన్నిధిలో శ్రావణ మాసం సందర్భంగా ఆదివారం భక్తుల రద్దీ కొనసాగింది. సాయంత్రం 5 గంటల వరకు వసతి గదుల సమాచారం.

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	01	1,680
బీమేశ్వర సదన్ ఏసీ	04	1,344
బీమేశ్వర సదన్ సూట్స్	01	1,680
బీమేశ్వర గెస్ట్‌హౌస్	0	2,800
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	03	1,008
నందీశ్వర నాన్‌ఏసీ	0	560
నందీశ్వర సూట్స్	01	2,800
లక్ష్మీగణపతి కాంప్లెక్స్	0	448
పార్వతీపురం స్పెషల్	02	672
పార్వతీపురం సాధారణ	0	336

- వేములవాడ

కుటుంబం తరలింపు

వీర్నపల్లి: మండలంలోని భూక్యాతండ గ్రామపంచాయతీ పరిధిలోని గుగులోత్ దేవ్ కుటుంబాన్ని ఆదివారం రాత్రి స్థానిక గ్రామపంచాయతీకి తరలించారు. దేవ్ ఇల్లు కూలిపోయే దశలో ఉండడంతో సమాచారం అందుకున్న స్థానిక ఇన్‌చార్జి తహసీల్దార్ మారుతిరెడ్డి, ఎస్సై ఎల్లాగౌడ్ హుటాహుటిన గ్రామానికి చేరుకొని వారి కుటుంబాన్ని గ్రామపంచాయతీకి తరలించి, సౌకర్యాలు కల్పించారు.



గ్రామ పంచాయతీలో తలదాచుకున్న కుటుంబం



చందుర్తి : మండలంలోని ఎన్గల్-మర్రిగడ్డ గ్రామాల మధ్య పంచాయతీరాజ్ రోడ్డు కల్వర్టుపై గుంత ఏర్పడింది. దీంతో రాత్రిపూట గుంత ఏర్పడక ద్విచక్రవాహనాదారులు అదుపు తప్పి కిందపడిపోతున్నారు. కనీసం గుంతలో మట్టి పోయించకపోవడంతో వాహనాదారులు ఇబ్బంది పడుతున్నారు. వెంటనే గుంతను పూడి ఇబ్బంది తొలగించాలని కోరుతున్నారు.

సంప్రదించాల్సిన అధికారి : వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ శాఖ
ఫోన్ : 9866179335

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9440243048, 9705346626

మద్యం మత్తులో 100కు కాల్

గంభీరావుపేట: మద్యం మత్తులో డయల్ 100కు ఫోన్ చేసిన బట్టు కిషన్ అనే వ్యక్తిని తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్సై రామ్మోహన్ తె లిపారు. డయల్ 100ను ఎవరైనా దు ర్వినియోగం చేసినట్లయితే చర్యలు తీసుకుంటామన్నారు.